మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పిస్తున్న దయాకర్‌రావు

సురేశ్ మృతి తీరని లోటు: మాజీ మంత్రి

తొర్రూరు, జనవరి 20 : జర్నలిస్టు సురేశ్ అకాల మృతి సమాజానికి తీరని లోటు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు బోగోజు సురేశ్ మృతదేహాన్ని శనివారం డివిజన్ కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులు, జర్నలిస్టులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకమని, వార్త సేకరణలో జర్నలిస్టులు ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది జర్నలిస్టులు పేదరికంలో మగ్గుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటి స్థలాలు ఇప్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, నాయకులు కుర్ర శ్రీనివాస్, చాంద్ పాషా పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వల్లిపు కొండయ్య**, వయస్సు : 36 సం॥లు, తండ్రి : **వీరయ్య**, **వృత్తి** : వ్యవసాయం, నివాసం : గిరిపురం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : మున్సిపాలిటి మరిపెడ, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా మహబూబాబాద్, జిల్లా పరిషత్తు మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల మరిపెడ మున్సిపాలిటి రెవిన్యూ సర్వే నెం. 305 మింజుమలే ఆస్తిని లే-అవుట్ ప్లాన్ నెం. C.No: 49/12/W, DTLP No: 1649/72/2012/W, L.P.No: 76/2001, ప్రకారం ప్లాటు నెం. 178/2 & 179/2లోని ఖాళీ స్థల విస్తీర్ణం : 161-80 చ॥గ॥లు, సమము : 135-30 చ॥మీ॥లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు (సమీప డోర్ నెం. 6-2), **డాక్యుమెంట్ నెంబర్** : 11072/2023 గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు** : ప్లాటు నెం. 180, **పడమర** : 80'-00'' వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 178/1 & 179/2, **దక్షిణము** : ప్లాటు నెం. 178/3 & 179/3

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, బోడ అమృతండ కాపురస్తులగు శ్రీ కండ్రాతి వీరన్న, తండ్రి : వెంకన్న, నివాసం: గ్రామం: బోడ అమృతండ, మండలం: మరిపెడ, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్ట్రర్ విక్రయ దస్తావేజు నెం. 3319/2022, తేది: 14-03-2022 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్ట్రర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలోతగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెం. 750/2 మింజాలే ప్లాట్‌నెం. 19 లోని ఖాళీ స్థల విస్తీర్ణం: 136.50 చ.గ.లు సమము 114.13 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: వేమిశెట్టి శ్రీనివాస్ గారి స్థలం, పడమర: 24 ఫీట్ల ప్రహాణుడు రోడ్డు, తర్వాత కర్నాల లోని ప్లాట్ నెం. 18, దక్షిణం: మేక నాగిరెడ్డి లోని ప్లాట్‌నెం. 06.

తేది. 20-01-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్**, అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, సంఘ నాయకులు

తొర్రూరు, జనవరి 20: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జినుగ విప్లవ్‌రెడ్డి, పులి ము త్తిలింగంతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు తనకు మద్దతుగా నిలిచారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా నిలుస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఉపాధ్యాయులను కడుపులో పెట్టుకుని చూసుకుంటుందన్నారు. సంఘ నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన అన్ని విషయాలను సీఎం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. సీపీఎస్ రద్దు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో సౌకర్యాల కల్ప న విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎం వేణుమాధవరెడ్డి, నాయకులు చీకటి వెంకన్న, దుబ్బాక శ్రీధర్‌రెడ్డి, భూసాని సోమన్న, కే అశోక్, వీ రమేశ్, రేణుకాదేవి, కే వసుంధర, శ్రీనివాసాచార్యులు, నాగయ్య, వెంకటేశ్వర్లు, ర ఘు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

23న వ్యాసరచన పోటీలు

తొర్రూరు, జనవరి 20: గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దేశభక్తి గీతాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు వంద అడుగుల జాతీయ పతాక కమిటీ చైర్మన్ డాక్టర్ పీ సోమేశ్వర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గణతంత్ర వేడుకల సందర్భంగా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగేలా రాజ్యాంగం సూచించిన హక్కులు, బాధ్యతలపై ఉపన్యాస పోటీలు, జాతీయ భావం పెంపొందేలా దేశభక్తి గీతాల పోటీలను ఈ నెల 23న మంగళవారం ఉదయం 11 గంటలకు డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేలా ఆయా పాఠశాలల హెచ్ఎంలు ప్రోత్సహించాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేస్తామన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ కవిత

ఇనుగుర్తి, జనవరి 20 : మండలంలోని చిన్ననాగారానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరు భద్రయ్య తల్లి బైరు వెంకటమ్మ(90)అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శనివారం ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్థికసాయం అందజేశారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు ఉడుత అనిల్‌యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎంపీ వెంట సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, మీర్యాతండా సర్పంచ్ నరేశ్ నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షుడు మద్దెల సుధాకర్, నాయకులు భూక్యా బాలాజీనాయక్, బైరు కొమురయ్య, బైరు రవి, బొబ్బల ముత్తయ్య, మునిగంటి కుమార్, లచ్చునాయక్, బింగి శరత్‌బాబు, పింగిలి రాజిరెడ్డి, ప్రగతి వెంకన్న, బాలూనాయక్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి జీవితకాల ఆర్థిక వితరణ

ఆర్థిక వితరణ పత్రం అందజేస్తున్న వెంకరమణ దంపతులు

కురవి, జనవరి 20 : కురవి మండలం సూధనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి బీఆర్ఎస్ నాయకులు కన్నెగంటి వెంకటరమణ, పద్మావతి దంపతులు తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం తాము బతికున్నంత కాలం సంవత్సరానికి రూ.3,601 అందజేయనున్నట్లు ఆర్థిక వితరణ పత్రాన్ని పాఠశాల హెచ్ఎం ధరావత్ వెంకన్నకు అందజేశారు. వెంకటరమణ తల్లిదండ్రులు కన్నెగంటి వీరభద్రయ్య-సౌభాగ్యమ్మ, బాబాయి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కన్నెగంటి నారాయణ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పాఠశాలకు రూ.3,601 తాము జీవించి ఉన్నంత కాలం ఇస్తామని ఆర్థిక వితరణ పత్రం పాఠశాలకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, విజయ్, అంజద్ పాషా, సంధ్యారాణి, సురేశ్, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, నాగేంద్ర పాల్గొన్నారు.

సంపులో పడి బాలుడి మృతి

కొత్తగూడ, జనవరి 20 : నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని వేలుబెల్లి గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొంపెల్లి యాకయ్య, అనిత దంపతుల కొడుకు అక్షిత్ (4) ఆడుకుంటూ వెళ్లి ఇంటి ఎదుట ఉన్న నీటి సంపులో పడిపోయాడు. స్థానికులు గమనించి బయటకు తీసి, వెంటనే నర్సంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొత్తగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. అక్షిత్ మృతితో వేలుబెల్లి గ్రామంలో విషాదం అలుముకున్నది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : ఇటీవల మృతి చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు కొమురయ్య కుటుంబానికి శనివారం టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. కొమురయ్య మరణం కుటుంబానికి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో కళ్లెం వెంకటరెడ్డి, రామోజీనాయక్, మురళీధర్‌స్వామి, హల్యానాయక్, ఈశ్వర్ పాల్గొన్నారు.

కాలిన వీధి లైట్లు

డోర్నకల్, జనవరి 20: వెన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో వీధి లైట్లు కాలిపోయాయి. చిన్నారులు ఎగరేసిన గాలిపటం 11 కేవీ విద్యుత్ వైరుకు చిక్కింది. తీసే క్రమంలో కరెంటు తీగలు ఒకదానికి ఒకటి తగిలి హై వోల్టేజీతో 40 వీధి లైట్లు కాలిపోయాయి. వాటి విలువ సుమారు రూ. 60వేలు ఉంటుందని పంచాయతీ కార్యదర్శి నరేశ్ తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

గణిత ఫోరం దశాబ్ది ఉత్సవాలు

కొత్తగూడ, జనవరి 20 : తెలంగాణ గణిత ఫోరం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమోన్నత (బాలుర) పాఠశాల ఇన్‌చార్జి సుబ్బారావు, టీఎంఎఫ్ రాష్ట్ర కమిటీ బాధ్యుడు సుమన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణితంపై పట్టు సాధిస్తే భవిష్యత్ బంగారుమయమవుతుందన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

కొత్తగూడలో జరిగిన గణిత పోటీల్లో తెలుగు మీడియంలో ఎదుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి వర్షిత, ఓటాయి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి పవన్‌కుమార్, కొత్తగూడ కేజీబీవీ విద్యార్థి దివ్య, ఇంగ్లిష్ మీడియంలో పొగుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి హరీశ్, సిద్దు, కొత్తగూడ ఈఎంఆర్ఎస్ విద్యార్థి విజయ్, ఆదిత్యరామ్ ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు.

రాములోరి ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

రూ.51,116 అందించిన నరేశ్‌రెడ్డి

విరాళం అందజేస్తున్న నరేశ్‌రెడ్డి

మరిపెడ, జనవరి 20 : అయోధ్యలో 22న రాములోరి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఉత్సవాల నిర్వహణ కోసం ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని సీతారామాంజనేయ ఆలయంలో రామభక్త బృందంతో కలిసి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. తనవంతుగా రూ.51,116ను నిర్వాహకులకు అందజేశారు. పానుగోత్ రాంలాల్, కుడితి మహేందర్‌రెడ్డి రూ.10,116 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో గంట్ల రంగారెడ్డి, వుల్లి శ్రీను, గర్రెపల్లి కాంతారావు, కుదురుపాక విష్ణు, వెంపటి బుచ్చిరామయ్య, జీ జానకీరాములు, రామాచారి, ఏ సుధాకారాచారి, మోత్కూరి రమేశ్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా లే ఔట్‌లు చేయొద్దు

లే ఔట్‌లను తొలగిస్తున్న సిబ్బంది

నెల్లికుదురు, జనవరి 20 : ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి లే ఔట్‌లు చేయొద్దని ఎంపీవో పార్థసారథి అన్నారు. మండలంలోని వావిలాల జీపీ పరిధిలో మహర్షి కంపెనీ ఆధ్వర్యంలో చేసిన లే ఔట్ హద్దురాళ్లను శనివారం పంచాయతీ సిబ్బంది తొలగించగా, ఆయన మాట్లాడారు. మహర్షి కంపెనీ ఎలాంటి అనుమతి లేకుండా లే ఔట్‌లు చేసి విక్రయిస్తున్నట్లు చెప్పారు. అనుమతులు లేకుండా ప్లాట్ల అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

30 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

సీజ్ చేసిన వాహనాన్ని చూపిస్తున్న ఎస్సై సతీశ్

నర్సింహులపేట, జనవరి 20: మండల కేంద్రంలో 30 క్వింటాళ్ల నల్లబెల్లం, 50కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గండ్రాతి సతీశ్ శనివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా నుంచి కర్ణాటక రిజిస్ట్రేషన్ కలిగిన ఓ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. అందులో 30 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కిలోల పటికను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేశారు. బాధ్యులైన చిత్తూరుకు చెందిన నారాయణస్వామి, నెల్లికుదురు మండలంలోని వస్రంతండా గ్రామ పంచాయతీకి చెందిన గుగులోత్ లోలపై కేసు నమోదు చేశారు. నల్లబెల్లం, పట్టిక విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని ఎస్సై తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కానిస్టేబుల్స్ శ్రీను, రమేశ్ ఉన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

గూడూరు, జనవరి 20 : వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో రామారావు సూచించారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుపట్టికను పరిశీలించారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రతి పాఠ్యాంశం అర్థమయ్యేలా బోధించి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పరీక్షలంటే విద్యార్థులకు భయం లేకుండా అవగాహన కలిగించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం శుభ్రంగా, రుచిగా వండాలని నిర్వాహకులకు సూచించారు. ఏసీజీఈ మండల శ్రీరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో రామారావు

హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు, జనవరి 20 : బాలికలు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారిత జెండర్ స్పెషలిస్టు నలమాస అరుణ సూచించారు. శనివారం మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులకు 'బేటీ బచావో..బేటీ పడావో' పై అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి, మెడికల్ ఆఫీసర్ శాంత, ఉషారాణి, విజయలక్ష్మి, నాగమణి, హెఈవో వెంకటేశ్వర్లు, మహిళా సాధికారిత కేంద్రం స్టాఫ్ సంధ్యారాణి, రాకేశ్ పాల్గొన్నారు.

డ్రోన్ స్ప్రేయర్‌తో ఖర్చు తగ్గుతుంది..

దంతాలపల్లి, జనవరి 20: డ్రోన్ స్ప్రేయర్‌తో పొలాల్లో మందులు పిచికారీ చేస్తే రైతులకు ఖర్చు తగ్గుతుందని ఏఈవో సందీప్ తెలిపారు. శనివారం ఆయన పెద్దముప్పారం గ్రామంలోని రైతులకు డ్రోన్ స్ప్రేయర్ వినియోగంపై అవగాహన కల్పించారు. పంట పొలాల్లో ఎలాంటి మందులైనా ఎకరానికి పది నిమిషాల్లో పిచికారీ చేయవచ్చన్నారు. కేవలం రూ.550 మాత్రమే ఖర్చు వస్తుందన్నారు. దీని వల్ల డబ్బుతో పాటు సమయం కూడా ఆదా అవుతుందన్నారు.

ఎస్ఎంసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

పెద్దవంగర, జనవరి 20 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికల షెడ్యూల్‌ను మండలంలోని పాఠశాలల హెచ్ ఎంలు శనివారం విడుదల చేసి మాట్లాడారు. ఓటరు జాబితా విడుదలతో పాటు 22వరకు అభ్యంతరాల స్వీకరణ, 24న తుది జాబితా, 29 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు, 1:30గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందన్నారు.

ధరలకు అనుగుణంగా కూలి రేట్ల పెంపు

గార్ల, జనవరి 20 : పెరిగిన ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులకు కూలి రేట్లను పెంచినట్లు సీఐటీయూ మండల కన్వీనర్ కంసూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వారం రోజులుగా కూలి రేట్లను పెంచాలని మండల కేంద్రంలో నిరసన చేపట్టామని, యూనియన్లు ఐక్యంగా సుతారి మేస్త్రీకి రూ.75, కూలీకి రూ.50 పెంచినట్లు తెలిపారు. పెంచిన కూలీ రేట్లు తక్షణమే అమల్లోకి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ద్విచక్రవాహనాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, సత్యం, వెంకన్న, గోవింద పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

TO-LET

★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447
NTW-323115

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803

అంజనా హోమియో క్లినిక్

★అంజనా హోమియో క్లినిక్ డా॥.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర. సెల్: 9959638214.
NTW-323110

KUDA PLOTS FOR SALE

★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : ఆరో తరగతిలో ప్రవేశాల కోసం శనివారం నిర్వహించిన నవోదయ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. మరిపెడలో రెండు సెంటర్లు, గూడూరులో ఒకటి, మానుకోటలో రెండు సెంటర్లలో పరీక్ష నిర్వహించామన్నారు. 1,162 మంది విద్యార్థులకు గాను 844మంది హాజరయ్యారని, 318 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మరిపెడలోని సెయింట్ అగస్టీన్ ఉన్నత పాఠశాలలో 105మంది, టీఎస్ మోడల్ స్కూల్‌లో 114మంది, గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 248 మంది, మానుకోట జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 201 మంది, అనంతారం ఆదర్శ పాఠశాలలో 176 మంది పరీక్ష రాసినట్ల చెప్పారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించామన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శిగా రామచంద్రూ నాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని రేగడితండాకు చెందిన గుగులోత్ రామచంద్రూనాయక్‌ను శనివారం పట్టణంలో జరిగిన సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి హరినాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిరంతరం తండావాసులకు అందుబాటులో ఉండి, వారి హక్కుల సాధన కోసం పోరాటం చేస్తానని రామచంద్రూనాయక్ తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

22న మాంసం దుకాణాలు బంద్

మహబూబాబాద్ : అయోధ్యలో 22న రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లాలో మటన్, చికెన్ షాపులు బంద్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి శనివారం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మాంసం విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

7వరకు పుష్‌పుల్ ట్రైన్ పొడిగింపు

డోర్నకల్, జనవరి 20 : కాజీపేట నుంచి విజయవాడ వెళ్లే పుష్‌పుల్ ప్యాసింజర్ రాకపోకలను 21 నుంచి వచ్చే నెల 7వరకు పొడిగించినట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్‌సీసీ మాజీ సభ్యుడు మైను పాషా పీసీవోఎం నాగ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బాలికల వసతిగృహాన్ని వెంటనే ప్